ట్రైన్ వేగంగా పరిగెడుతోంది. శంకరం కిటికీలోంచి చూశాడు. దూరంగా ఉన్న వస్తువులతో పాటు భూమి గుండ్రంగా తిరుగుతున్నట్లుగా కనిపించింది.

ఒక రైల్వేస్టేషన్ వచ్చింది. బండిలోకి ఓ భార్య, భర్త వచ్చారు. భర్త పొడుగ్గా తెల్లగా, తీవిగా ఉన్నాడు. ఆయన పక్కన ఆవిడ నల్లగా, బొద్దుగా, అనాకర్షణంగా కనిపించింది.

కిటికీ దగ్గర కూర్చున్న శంకరాన్ని ఆయన పలకరించారు. ఆ సీటు మాది మా ఆవిడక్కావాలన్నాడు. శంకరం ఆయన వైపు ఒకసారి తేరిపార చూశాడు. పక్క సీటు తన రిజర్వేషన్ కనుక మర్యాదగా జరిగి కూర్చున్నాడు. గంపెడు సామానుతో ఆయన భార్యతో కంపార్టుమెంటులో ప్రవేశించి ఆ సీటు దగ్గర పర్దాడు. ఆవిడ వచ్చి కూర్చుంది. ఆవిడ పక్కనే ఆయన కూర్చున్నాడు.



# మా ఆవిడక్కావాలి

## పోతుకూచి సాంబశివరావు

రైలు కదుల్తోంది. ఆవిడ భర్త శంకరాన్ని అడిగాడు మీ బెర్తు మధ్యదాండి? పై బెర్త తీసుకోకూడదూ! లోయర్ బెర్తు మా ఆవిడక్కావాలి అన్నాడు. శంకరం తెల్లబోయాడు. మీ వయస్సెంతండి అన్నాడు శంకరం. 35 అన్నాడు. మీ ఆవిడ వయస్సెంతండి అన్నాడు శంకరం. ఆయనకి చాలా కోపం వచ్చింది. మా ఆవిడ వయసు మీకెందుకు అన్నాడు. నా వయసు 58 నేను పైకెక్కలేను అన్నాడు శంకరం. ఆ మాటలలో ఏం ధ్వని ఉందో ఆయన మరమరా చూశాడు.

ట్రైన్ మళ్ళీ కదిలింది. శంకరం ఆంధ్రపత్రిక చదువుతున్నాడు. సగం చదివి ఏదో మనసు బాగాలేక పత్రిక మూసేశాడు. కాసేపు ఆయ్యాక ఆయన శంకరాన్ని మళ్ళీ పలకరించారు. ఆ పత్రిక ఓసారి ఇస్తారా మా ఆవిడక్కావాలి అన్నాడు. శంకరం ఒక్క నిముషం విరోచనాల మొహం పెట్టి ఇష్టం లేకుండా పత్రిక అందించాడు. ఆవిడ పత్రిక పరపరా చదివేస్తోంది. మధ్యలో భార్యాభర్తలు పకపక నవ్వుకుంటున్నారు. తన పత్రిక ఎరువు తీసుకుని వాళ్ళు పకపక నవ్వి ఆనందించటం శంకరానికి ఏడుపొచ్చినంత పనైంది.

రైలు బండిలోకి దాల్ పప్పు కుర్రాడు వచ్చాడు. శంకరం ఒక ప్యాకెట్ కొనుక్కున్నాడు. అది ఆఖరి ప్యాకెట్. ఆవిడ భర్త ఆ ప్యాకెట్ వాణ్ణి పిలిస్తే ఖాళీ బుట్ట చూపించాడు. ఆయన ముఖం ముడుచుకున్నాడు. ఆవిడ కూడా డిటో. శంకరం ప్యాకెట్ ఓపెన్ చేసి చాలా మెల్లగా నములుతున్నాడు. ఆవిడ గిల్లిందో, ఏమో ఆయన చిన్న కూనిరాగం పెట్టి శంకరం కేసి తెచ్చుకున్న నవ్వుతో పలకరించాడు. కొంచెం ఆ దాల్ పప్పు పెడతారా మా ఆవిడక్కావాలి అన్నాడు. మర్యాద కదా ఖర్మ తడిగాడు కదా అని కొంచెం బారా ఇవ్వకతప్పక ఆయన చేతుల్లో పోశాడు. కాసేపు న్నాక తన సీసాలో మంచినీళ్ళు తాగుతున్నాడు.

కొంచెం నీళ్ళిస్తారా మా ఆవిడక్కావాలి అన్నాడు. శంకరం ఇవ్వక తప్పలేదు. బాగ్‌లోని టర్కీ టవల్ తీసుకుని మొహం తుడుచుకున్నాడు. ఆ టవల్‌కి రాసిన సెంటు ఫారెన్ సెంటేమో గుప్పుమని కంపార్టుమెంటులో సువాసన వెదజల్లింది. ట్రైన్ కిటికీల్లోంచి వాళ్ళావిడ జేబురుమాలు పారేసుకుందిట. అందువల్ల ఆ సెంటు టవల్ ఇస్తారా మా ఆవిడక్కావాలి అన్నాడు. శంకరానికి తిక్కరేగిపోయింది. ఆ సెంటు శంకరం భార్య ప్రేమగా టవల్‌కి రాసిచ్చింది. అస్త్రమానం ఏదో ఇమ్మని అడుగుతున్నారు. మీ ఆవిడకి పెళ్ళైందా అని అడిగాడు శంకరం. ఆవిడ భర్త మొదట ఆదోలా నవ్వేసి కోపంతో ఏమిటండీ ఆ మాట! బుద్ధిలేదూ! అన్నాడు. శంకరం పకపకానవ్వేశాడు. ఆ బుద్ధి మీ ఆవిడక్కావాలి అనరేం? అన్నాడు. అయినా నేను అన్నమాటలో తప్పేముందండీ ఆవిడ అంటే ఆడ మనిషి, ఆ ఆడ మనిషికి పెళ్ళైందా? అని అడిగాను. అన్నాడు శంకరం ఆవిడ భర్త పకపకా నవ్వేశాడు. అబ్బా! మీరు మహా కవండీ, ఆవిడ పదానికి ఇన్ని అర్థాలు ఉన్నాయా? నిజంగానే చెప్తున్నానండి. ఈ ఆవిడ నా భార్యే అన్నాడు. అలాగాండి నేను పెళ్ళికూతురేమో అనుకున్నాను అన్నాడు శంకరం. శంకరం ఒక సిగరెట్ తీశాడు. వెలిగిస్తూ మీ ఆవిడక్కావాలా? అన్నాడు. ఆవిడ భర్త అభిలోక్తి అర్థం చేసుకుని హాయిగా నవ్వుకున్నాడు. కోప్పడలేదు. శంకరం కూడా ఆయన నవ్వులో శృతి కలిపాడు.

---

**చెప్పుదెబ్బ**

"ఒరే రాము లావెక్కుతున్నావ్. ఏమ్ తింటున్నావో నాక్కూడా చెప్పరా తింటాను..." అన్నాడు అప్పారావు హేళనగా.

"చెప్పు దెబ్బలు తింటున్నాను" అన్నాడు సుబ్బారావు తెలివిగా.

— ఎమ్. బలరామ్, అలియాబాద్.

---